## క్రీస్తు సంఘము యొక్క కార్య నిర్వహణ ఎట్టిది?

I. క్రీస్తు సంఘమందుగల పదవులేవి?

1. క్రీస్తు సంఘమునకు _________ యున్నాడు. ఎఫెసీ. 5:25
2. పునాదియందు _________ మరియు _________ ఉన్నారు. ఎఫెసీ. 2:20
3. ఆయన కొందరిని _________, _________, _________, _________ మరియు _________ నియమించి యున్నాడు. ఎఫెసీ. 4:11

II. ఈ పనులు లేక పదవుల యొక్క ఉద్దేశం ______________________, ___________________________________. ఎఫెసీ. 4:12, 13

III. ఈ పదవుల యొక్క బాధ్యతలేవి?

1. ప్రభువైన యేసే _____________________. యాకోబు 4:12; అపొ. 3:23, 24
2. క్రీస్తు ప్రభువు ఉపదేశానికి _________ అపొస్తలులు జనులకు బోధించాలి. మత్తయి 28:20
3. ఉద్దేశం ________మరియు______ బయలుపరచబడింది. ఎఫెసీ. 3:3-5
4. సంఘము ______________ బోధలో కొనసాగింది. అపొ. 2:42
5. పెద్దలే (గ్రీకులో *poimaino*, పాస్టరు, కాపరి) దేవుని మందను _________ దానిని కాయాలి. 1 పేతురు 5:1, 2
6. పౌలు పిలిపించి (అపొ. 20:17) వారు మందను _________ *poimaino* వారు _________ (*episkopos*, అధ్యక్షులు – బిషప్పులు). అపొ. 20:28
7. సువార్తికులు వాక్యమును ___________________. 2 తిమోతి 4:2, 5
8. ఉపదేశకులు యితరులకు __________________. 2 తిమోతి 2:2
9. సంఘమునకు ____________ (*diakonos*, సేవచేయువారు). 1 తిమోతి 3:8
10. సంఘ కూడికలలో స్త్రీలు _______________ ఉండాలి. 1 కొరింథీ. 14:34, 35; 1 తిమోతి 2:10-12
11. తమకు పైగానున్నవారికి సభ్యులు _________________. హెబ్రీ. 13:17


IV. సంఘములో పైవిచారణ చేసేవారు (పెద్దలు, భిషప్పులు, కాపరులు) ఎందరుండాలి?

1. వారు ప్రతి సంఘములోను _________ నియమించారు. అపొ. 14:23; తీతు 1:5
2. ఈ స్థానిక సంఘాలు _________ కలిగినవై యున్నాయి. అపొ. 15:2; 20:17; ఫిలిప్పీ. 1:1

V. ఈ పదవులలో పని కలిగియుండడానికి నియమితమైన యోగ్యతలను ఒకడు కలిగియుండాలా?

1. అపొస్తలులు ______________________________ అపొ. 1:21, 22
2. పెద్దలు ______________________ 1 తిమోతి 3:1–7; తీతు 1:5–9
3. పరిచారకులు ___________________________ 1 తిమోతి 3:8–13
4. సువార్తికులు ___________________________ 2 తిమోతి 2:24, 25
5. ఉపదేశకులు ______________________________ 1 పేతురు 4:11

Copyright 1973 - Gospel Light Pub. Co., Delight, AR 71940



స్టడీ షీటును ప్రెసెంట్ చేయడం:

# "క్రీస్తు సంఘము యొక్క కార్య నిర్వహణ ఎట్టిది?"

"క్రీస్తు సంఘము యొక్క కార్య నిర్వహణ ఎట్టిది?" అనే ఈ స్టడీ షీటు, "చర్చ్" స్టడీ షీటును హేతుబద్ధంగా అనుసరిస్తుంది. విద్యార్థి సువార్తకు లోబడే పరిస్థితిలో ఉంటే, "కార్య నిర్వహణ" అనే స్టడీ షీటుకు ముందు "గమ్యము" అనే స్టడీ షీటు చదువవచ్చు.

**ఉద్దేశం**

ప్రభువైన యేసును వెంబడించేవారు ఏ విధంగా నిర్వహించబడాలో గ్రహించడానికి గాను క్రీస్తుచేతను ఆయన అపొస్తలులచేతను సంఘం ఎలా నిర్వహించబడిందో చదవడమే ఈ "కార్య నిర్వహణ" షీటు యొక్క ఉద్దేశమైయుంది.

**సంక్షిప్తంగా పాఠం**

క్రీస్తు ప్రభువు సంఘానికి శిరస్సుగా ఉండి, ఆయనయే శాసనము జారీ చేయువాడని ఈ స్టడీ షీటు చూపుతోంది. అపొస్తలులు, యేసు యొక్క ప్రత్యేకమైన ప్రతినిధులైయుండి, ప్రభువు శాసనాలను యితరులు ఎరుగునట్లు వారికి తెలియజేస్తారు. ఈ వాక్యమును అనుసరించడంలో పెద్దలు స్థానిక సంఘాన్ని నడిపించాలి. పరిచారకులును సువార్తికులును పెద్దలకు సహాయం చేయాలి, యేసు చిత్తాన్ని కొనసాగించడంలో స్థానిక సంఘం నాయకులను వెంబడించాలని ఈ స్టడీ షీటు చూపుతోంది.

---

**పరిచయం**

[ఫలభరితంగాను, అమోఘంగాను ఉండాలంటే కార్యనిర్వహణ ప్రాముఖ్యమనే విషయాన్ని గూర్చి క్లుప్తంగా మాట్లాడుతూ ఈ పాఠాన్ని పరిచయం చేయవచ్చు. తన సంఘపు కార్య నిర్వహణను (ఆర్గనైజేషన్ను) యేసు చక్కగా తీర్చిదిద్దారు. క్రీస్తును అనుసరించేవారంతా కార్యనిర్వహణలో ఆయన ఏర్పాటును అనుసరించడానికే మనం వెదకాలి.]

నేటి సంఘాలు అనేక విధాలుగా నిర్వహించబడుతున్నాయి. సాధారణంగా ఈ సంఘాలకు బలమైన కేంద్ర ప్రభుత్వముంటుంది, అది మత విశ్వాసానికి సంబంధించిన

చట్టాలను జారీ చేస్తుంది. మరి కొన్నింటిలో, స్థానిక సంఘాలకు ఉత్తరువులు జారీ చేస్తూ, వాటి అంతరంగ కార్యకలాపాలను అదుపులో ఉంచుకొంటూ అజమాయిషీ చేస్తూ ఉంటాయి. సంఘానికి గాను క్రీస్తు ప్రభువు యొక్క ఏర్పాటు యిదేనా?

## I. **పదవులు**

ఈ పాఠంలో పదవులు అని మనం మాట్లాడుతున్నప్పుడు, మనం బాధ్యతలను గూర్చి మాట్లాడుతున్నంతగా అధికారాన్ని గూర్చి మాట్లాడడం లేదు. కొన్ని సంఘటనలలో అధికారం పదవితో స్వాభావికంగా ఉంటుంది. అయినా, బాధ్యతలు మాత్రం పదవు లన్నిటిలో చేర్చబడ్డాయి.

1. మనం "సంఘం" (చర్చ్) స్టడీ షీటు చదివేటప్పుడు (పాఠం 5), సంఘము క్రీస్తు యొక్క అధికారంలో ఉన్నదన్న సంగతిని నేర్చుకున్నాం. క్రీస్తు సంఘమునకు ఏమైయున్నాడు? [ఎఫెసీ. 5:23 చదువు.] ఆయన సంఘమునకు ఏమైయున్నాడు? ["శిరస్సు" అనే పదంతో ఖాళీని పూరించు.]

2. భవనం కట్టకముందు, పునాదిని వేస్తారు. భవనం క్రింద పునాది నిలిచి యుంటుంది, మరియు భవనంలో మిగిలినదంతా పునాదిమీద నిలుపబడుతుంది. సంఘము యొక్క పునాదిలో ఎవరున్నారు? [ఎఫెసీ. 2:20 చదువు.] ఈ రూప చిత్రంలో, పునాదికి మూలరాయిగా క్రీస్తు చిత్రించబడ్డారు. మూలరాయి వేయబడిందంటే మాత్రం, మిగిలిన భవనమంతా మూలరాతిననుసరించి నిర్మించబడుతుంది. ఆయనతో పునాదిలో ఉన్నది యింకెవరు? ["అపొస్తలులు," "ప్రవక్తలు" అనే మాటలతో ఖాళీలను పూరించు.] ప్రవక్తలని ఈ లేఖన భాగంలో తెలుపబడింది పాత నిబంధన ప్రవక్తలు కారు కాని వారు క్రొత్త నిబంధన ప్రవక్తలైయున్నారు.

(చర్చ్) "సంఘం" స్టడీ షీటు (పాఠం 5)లో మనం నేర్చుకున్నదానికి యిది వ్యతిరేక మైనది కాదు. ఆ పాఠంలో క్రీస్తు మాత్రమే పునాదిగా ఉన్నట్టు మనం నేర్చుకున్నాం (1 కొరింథీ. 3:11). ఆ రూప చిత్రంలో అపొస్తలులు పునాది వేసియున్నట్టున్నూ, వారు దానిమీదనే కట్టబడుతున్నట్టున్నూ చూచాం. ఈ రూపచిత్రంలో క్రీస్తు ప్రభువు ముఖ్యమైన మూలరాయియై ఉండి పునాదిలో ఉన్నట్టున్నూ చూచాం. సంఘంలో ఉన్న ప్రతిదీ ఆయనతో కలిపి చూడబడుతుంది, అపొస్తలులతో సహా. వారిమీదనే సంఘం కట్టబడుతుంది ఎందుకంటే ప్రభువునకు ప్రతినిధులుగా, ఆయన పరలోకం వెళ్లినప్పటి నుండి, ఆయన స్థలంలో వారు నిలిచియున్నారు. సంఘములో వారి పాత్రను తరువాత చర్చించుదాం.

3. ఎఫెసులో ఉన్న సంఘానికి రాసేటప్పుడు పౌలు ఏ పదవులను పేర్కొన్నాడు? [ఎఫెసీ. 4:11 చదువు.] ఆ పదవులేవి? ["అపొస్తలులు," "ప్రవక్తలు," "సువార్తికులు," "కాపరులు," "ఉపదేశకులు" అనే వాటితో ఖాళీలను పూరించు.] తరువాత భాగంలో ప్రతి పదవికి ఉన్న బాధ్యతలను చదువుతాం.

ఈ భాగంలో మనం ఏమి నేర్చుకున్నాం? సంఘమునకు శిరస్సుగా ఉన్న క్రీస్తు అధికారం క్రింద పనిచేసే పలురకములైన పదవులు ఉన్నట్టు నేర్చుకున్నాం.

## II. పదవుల యొక్క ఉద్దేశం

వీటిలో పని చేసేవారిని కీర్తించడానికి ఈ పదవులు నియమించబడలేదు. ఆ పదవులలో ఉన్నవారు సాధించవలసినదేమి? [ఎఫెసీ. 4:12, 13 చదువు.] ఈ పదవులు ఎందుకు స్థాపించబడ్డాయి? ["పరిశుద్ధులు సంపూర్ణులగునట్లు," "పరిచర్య ధర్మము జరుగుటకు," "శరీరము క్షేమాభివృద్ధిపొందుటకు" అనే మాటలతో ఖాళీలను పూరించు.] ఇవి సేవచేసే బాధ్యతలనే సంగతిని గమనించు. ఈ పదవులలో ఉన్నవారు సంఘ సభ్యులను పరిణతికి నడిపించడం, వారి మాదిరియై ఉన్న క్రీస్తు యొక్క సంపూర్ణతకు వారిని ఎదుగునట్లు సహాయం చేయడం.

ఈ భాగంలో మనం ఏమి నేర్చుకున్నాం? సంఘము యొక్క పరిధిలో ఆయా సామర్థ్యాలతో పని చేసేవారు సంఘాన్ని పెంపొందిస్తూ, దాన్ని ఎదిగేలా చేసే పనిలో ఉండాలి.

## III. బాధ్యతలు

ఆయా పదవులలో స్థానిక సంఘమందు పనిచేసే వారికి ఉండే బాధ్యతలు సంఘము యొక్క సేవకును, దాని ఎదుగుదలకును సహాయపడతాయి.

1. ప్రతి కార్య నిర్వహణ (ఆర్గనైజేషన్)కును మార్గదర్శక సూత్రాలు ఉండి తీరాలి. సంఘము అనుసరించవలసిన సూత్రాలను మరియు శాసనాలను ఎవరు తీర్మానించాలి? [యాకోబు 4:12, అపో. 3:23, 24లను చదువు.] ఆయన పదవిలో సంఘమునకు శిరస్సుగా, యేసు ఏమైయున్నారు? ["చట్టమును విధించువాడు" అనే మాటతో ఖాళీని పూరించు.] చట్టాన్ని విధించేవారు సంఘానికి ఎందరున్నారు? సంఘానికి చట్టం విధించేవాడు ఒక్కడే. తన చట్టానికి విధేయులు కానివారిని ఆయన నశింపజేస్తాడు.

[వెనుక షీటులో పేజీకి పైభాగంలో ఒక బాక్స్‌ను గీసి, అందులో "యేసు" అని రాయి. 168వ పేజీ చూడు.]

2. చట్టం జారీచేసే అధికారం అపొస్తలులకు లేదు, చట్టాలు, విధులు, క్రమాలు (రూల్స్ అండ్ రెగ్యులేషన్స్) చేసే హక్కు వారికి లేనే లేదు. వారి బాధ్యత ఏమి? [మత్తయి 28:20 చదువు.] సంఘం దేనిని అనుసరించేలా వారు బోధించాలి? ["గైకొనవలెనని" అనే మాటతో ఖాళీని పూరించు.] జనులమీద రూల్స్ (క్రమాలను)ని బంధించడానికి వారికి ఎట్టి అధికారము లేదు. బోధించుడని ప్రభువు వారికి ఏది ఆజ్ఞాపించారో జనులు దానికే విధేయులగునట్లు వారు బోధించాలి. అదే వారి బాధ్యత.

3. ఆయన తండ్రి వద్దకు ఆరోహణుడైన పిమ్మట తన ఉపదేశాన్ని బయలుపరచ డానికి ప్రభువైన యేసు ఆయా ప్రజలను ఉపయోగించుకున్నాడు. ఆయన తన ఉపదేశాన్ని ఎవరికి బయలుపరచారు? [ఎఫెసీ. 3:3–5 చదువు.] ఆయన ఎవరికి దానిని బయలు పరచారు? ["అపొస్తలులు," "ప్రవక్తలు" అనే మాటలతో ఖాళీని పూరించు.]

4. పరిశుద్ధాత్మ ద్వారా ప్రభువైన క్రీస్తు తన అపొస్తలులకు సర్వసత్యాన్ని బయలుపరచారు. వారు పలికేటప్పుడు, తమ మాటలు విన్నవారికి వారు ప్రభువు యొక్క

సందేశాన్ని తెలియజేస్తుండేవారు (యోహాను 16:13–15). అపొస్తలుల బోధకు మనం లోబడినప్పుడు, క్రీస్తువారికి మనం లోబడుతున్నాం. సంఘము ఎవరి బోధయందు కొనసాగినట్లు చెప్పబడింది? [అపొ. 2:42 చదువు.] ఎవరి బోధయందు వారు కొనసాగారు? ["అపొస్తలులు" అని ఖాళీలను పూరించు.] అపొస్తలులు తమ బోధను ప్రభువైన యేసువారి వద్దనుండి పొందారు. అందునుబట్టి, అపొస్తలుల బోధలో వారు ఎడతెగక ఉన్నారంటే, ప్రభువు యొక్క బోధలో వారు ఎడతెగక ఉన్నారనే అర్థం.

["యేసు" అనే దానిక్రింద మరొక బాక్స్ గీసి, "అపొస్తలులు, ప్రవక్తలు" అని రాయి. ఆ తరువాత "అపొస్తలులు, ప్రవక్తల" క్రింద నాలుగు బాక్స్‌లను గీయ్యి. 168వ పేజీ చూడు.] స్థానిక సంఘములకు అపొస్తలులకును ప్రవక్తలకును బాధ్యతలుంటాయి, ఎందుకంటే ప్రభువైన యేసు తన బోధను వారి ద్వారా ప్రసాదించారు.

5. సంఘానికి చట్టాలు చేసే అధికారం స్థానిక సంఘ నాయకులకు లేదు. ప్రభువైన క్రీస్తుయొక్క ఆజ్ఞలమేరకు కార్యాలను జరిగించేలా సంఘాన్ని నడిపించడమే వారి బాధ్యత. వీరు పెద్దలనబడతారు, వారు ఏమైయుండాలి? [1 పేతురు 5:1, 2 చదువు.] వారు మందను ఏమి చేయాలి? ["కాయాలి" అనే మాటతో ఖాళీని పూరించు.] ఇంగ్లీషులో ఫీడ్ అనే పదం *poimaino* అనే గ్రీకు పదంనుండి వచ్చింది. అది "పాస్టర్" లేక "కాయువాడు" అని తర్జుమా చేయవచ్చు. పెద్దలు మందను కాయాలి. పెద్దలు యింకా ఏమి చేయాలి? ["పై విచారణ" అనే పదంతో ఖాళీని పూరించు.]

6. ఎఫెసుకు చెందిన సంఘపు పెద్దలకు పౌలు బోధించాడు [అపొ. 20:17 చదువు.] సంఘపు నాయకులను సూచించినప్పుడు ఏ పదం ఉపయోగింపబడింది? ["పెద్దలు" అనే పదంతో ఖాళీని పూరించు.] ఏమి చేయాలని వారు చెప్పబడ్డారు? ["కాయుడి," "పైవిచారణ చేయుడి" అనే పదాలతో ఖాళీని పూరించు.]

సంఘ నాయకులను సూచించడానికి ఉపయోగింపబడిన మూడు పదాలు వారి బిరుదులను సూచించడం లేదు, కాని తమ పనిలో నాయకులను అవి వర్ణిస్తున్నాయి. "పెద్దలు" అనే పదం విశ్వాసమందు పరిపక్వమైన వారిలోనుండి ఏర్పడాలి, వారు క్రొత్తవారు కాకూడదు. సామాజికమైన నాయకులు సాధారణంగా "పెద్దలు" అని పిలువబడతారు. "కాయుడి" అనే పదం *poimaino* అనే గ్రీకు పదంనుండి "కాపరి," "కాయువాడు" అనే భావం కలిగియున్నందున, వారు గొర్రెలను కాసే అర్థంతో ఉపయోగింపబడింది. "పై విచారణచేయు" అనే పదం (బిషప్) "అధ్యక్షుడు" అని కూడా ఉంది (*episkopos* అనే గ్రీకు పదంనుండి వచ్చింది), స్థానిక సంఘం యొక్క కార్యక్రమాలకు దిశను చూపడం అనే భావం కలిగియుంది. ఇవి మూడు వేర్వేరు పదవులు కావు, దానికి బదులు ఈ మూడు వ్యత్యాసమైన పదాలు ఒకే పదవిని వర్ణిస్తున్నాయి. [వెనుకవైపు ఖాళీగా ఉన్న ప్రతి బాక్స్‌లోను పైభాగాన – అపొస్తలులు ప్రవక్తలు అనే దాని క్రింద "పెద్దలు" అని రాయి. 168వ పేజీ చూడు.]

ఈ మనుష్యులే కాపరులు, వారు స్థానిక సంఘ సభ్యులుగా ఉండి దానిని పై విచారణ చేయడానికి ఏర్పరచబడి ఉంటారు. వారికి మానవ కేంద్ర స్థానం ఏదీ ఉండదు, కాని దానికి బదులు క్రీస్తు ప్రభువు క్రింద ఉన్న అపొస్తలులు ప్రవక్తలు అనేవారి క్రింద

వారుంటారు. స్థానిక సంఘంకొరకు చట్టాలు చేసే ఏ అధికారమూ లేదు. వారు నడిపించే వారే గాని శాసనాలు జారీ చేసేవారు కారు.

వీరు "ది ప్రీచర్" గాని లేక "ది పాస్టర్" గాని కారు. స్థానిక సంఘ నాయకత్వం పెద్దల చేతిలో ఉంది, వీరు బిషప్స్ (అధ్యక్షులని) పాస్టర్స్ (కాపరులని) కూడా పిలువబడ్డారు.

7. పెద్దల యొక్క ఆధ్వర్యంలో నడిపించబడుతూ, క్రీస్తు ప్రభువు యొక్క ఉపదేశాన్ని వ్యాపింపజేసేవారు సువార్తికులు. పౌలు వారికి ఏమని ఉపదేశించాడు? [2 తిమోతి 4:2, 5 చదువు.] సువార్తికుని పని ఏమి? [వాక్యమును "ప్రకటించడం" అని ఖాళీని పూరించు. వెనుక "సువార్తికులు" అని రాయి. 168వ పేజీ చూడు.] సువార్తికులు వాక్యాన్ని ప్రకటించాలి. ప్రకటించడానికి క్రైస్తవులకున్న వాక్యము, సందేశము ఒక్కటే, అది అపొస్తలులు ప్రవక్తల ద్వారా ప్రభువైన యేసు అనుగ్రహించిన సందేశమే. సంఘంకొరకు శాసనాలు, చట్టాలు చేసే హక్కు వారికి లేనేలేదు. వారు ప్రకటించవలసిన సందేశం ప్రభువైన యేసు కలుగజేసిందే.

8. పెద్దల క్రింద యింకా సేవ చేసేవారు ఉపదేశకులు. వారు ఏమి చేయాలి? [2 తిమోతి 2:2 చదువు.] ఉపదేశకుల యొక్క బాధ్యత ఏమి? ["ఉపదేశించడం" అని ఖాళీని పూరించు. వెనుక షీటు బాక్స్‌లో "ఉపదేశకులు" అని రాయి. 168వ పేజీ చూడు.] అపొస్తలుల వద్ద నేర్చుకున్న సంగతులను, ఈ సందర్భంలో అపొస్తలుడైన పౌలు వద్ద నేర్చుకున్నవాటిని వారు ఉపదేశించాలి. ప్రభువైన యేసు వద్దనుండి పరిశుద్ధాత్మ ద్వారా పౌలు తన సందేశాన్ని పొందాడు (ఎఫెసీ. 3:3-5). ఇతరులకొరకు ఉపదేశకులు క్రమాలను రూపొందించడానికి బదులు, అపొస్తలులకును ప్రవక్తలకును ప్రభువు ప్రసాదించిన సందేశాన్ని ఉపదేశించవలసియుంటారు.

9. నాయకత్వపు బాధ్యతలు లేని యితరులు కూడా సంఘంలో ఉంటారు. వారెవరు? [1 తిమోతి 3:8 చదువు.] వారిని ఏమని పిలుస్తారు? ["పరిచారకులు" అని ఖాళీని పూరించు. వెనుకవైపు బాక్స్‌లో "పరిచారకులు" అని రాయి. 168వ పేజీ చూడు.] పరిచారకుడు అని తర్జుమా చేయబడిన ఈ పదము *diakonos* అనే పదంనుండి తెనిగింపబడింది. ఆ మాటకు సేవచేయు, లేక పరిచర్యచేయు అని అర్థం. పై విచారణ చేసే ఏ బాధ్యతయు వీరికి అప్పగింపబడలేదు, కాని వీరు పెద్దలు ఆధారపడదగిన బాధ్యతగల పురుషులైయుండి, సంఘమునకు అవసరమైన సేవలను వారికి అప్పగింపబడినమేరకు నమ్మకముగా చేయువారైయుంటారు.

10. స్థానిక సంఘములో స్త్రీలు చాలా ముఖ్యమైనవారు. సంఘంలో బహు గొప్పవారితో పని చేసినవారు కూడా ఉన్నారు (ఫిలిప్పీ. 4:3). కొన్ని పరిమితులు వారిమీద పెట్టబడ్డాయి. స్త్రీల యొక్క పాత్రను గూర్చి పౌలు ఏమి రాశాడు? [1 కొరింథీ. 14:34, 35; 1 తిమోతి 2:10-12లను చదువు.] స్త్రీలపై ఏ నిర్బంధం పెట్టబడింది? ["మౌనముగా ఉండాలి" అని ఖాళీని పూరించు.]

ప్రతి క్రైస్తవునికి నిర్బంధముంది, అందరు ఒకే పరిమాణంలో పనిచేయ వీలుండదు (1 కొరింథీ. 12:28, 29). ఏర్పరచబడిన పెద్దలుగా కొద్దిమంది పురుషులు మాత్రమే పని చేయగలరు, మరియు అందరు సువార్తికులో లేక పరిచారకులో లేక ఉపదేశకులో

కారు. నిర్బంధింపబడిన రెండు విషయాలలో తప్ప స్త్రీలు ప్రతి పరిమాణంలోను (సామర్థ్యం లోను) పని చేయగలరు; సంఘ కూడికలలో వారు నాయకత్వపు పాత్రను వహించకూడదు లేదా స్థానిక సంఘంలో నాయకులుగా వారు నియమింపబడకూడదు. ఇండ్లలో పిల్లలతో వారికున్న సహవాస బాంధవ్యాన్నిబట్టి, పిల్లల మూలంగా సంఘంలో పురుషులు ఎంత ప్రభావం కలిగియుంటారో స్త్రీలు కూడా అంతే ప్రభావం కలిగియుంటారు. పిల్లలను కని పెంచడం ద్వారా (1 తిమోతి 2:15) ఆమె ఘనత వహిస్తుంది, స్త్రీగా పురుషులకు యివ్వబడని తన పాత్రను పోషించుకుంటూ, ఆమె రక్షింపబడవచ్చు.

11. అపొస్తలులు ప్రవక్తల ద్వారా అందింపబడిన సందేశమును ఎరిగినవారి ద్వారా సభ్యులు నడిపింపబడాలి. స్థానిక సంఘంలోని నాయకులకు వారు ఎలా ప్రత్యుత్తర మివ్వాలి? [హెబ్రీ. 13:17 చదువు.] తమకు పైగానున్న వారియెడల ఎలా మసల కోవాలి? ["లోబడియుండుడి" అని ఖాళీని పూరించు. వెనుక షీటులో "సభ్యులు" అని రాయి. 168వ పేజీ చూడు.] ప్రభువైన యేసుచే బోధింపబడిన జీవితంలోనికిని, ఆరాధనకును నాయకులు జనులను నడిపించాలి. ఆత్మసంబంధమైన నడిపింపును యివ్వడానికి ప్రయాసపడే మేరకు స్థానిక సంఘం నాయకులకు లోబడి నడవాలి.

ఈ భాగంలో మనం ఏమి నేర్చుకున్నాం? సంఘము క్రమముగా ఆర్గనైజ్ చేయబడినప్పుడు, సంఘమంతటిపై క్రీస్తు శిరస్సైయుంటారు. అపొస్తలులు, క్రొత్త నిబంధన ప్రవక్తల ద్వారా సంఘమనుసరించవలసిన ఉపదేశమంతా ప్రభువు ప్రసా దించారు. ప్రభువైన యేసు, అపొస్తలులు, ప్రవక్తలనే వారి పదవులు సంఘంలో శాశ్వత మైనవి. వారికి వారసులు ఎవరూ లేరు, అంటే, వారి స్థలాన్ని తీసికోగలవారెవ్వరూ లేరు. ప్రభువైన యేసు ఆరోహణుడైన తరువాత వెనువెంట వచ్చిన కాలమందు సంఘములో ఉండినవారే నిజమైన అపొస్తలులును ప్రవక్తలునై యున్నారు. వారి ద్వారానే క్రొత్త నిబంధన యివ్వబడింది. ఒక్కసారే అప్పగింపబడిన (యూదా 3) క్రీస్తు ప్రభువు యొక్క చిత్తం కొరకు వారి వైపునకే సంఘం చూడవలసియుంటుంది. క్రీస్తుచే ఏర్పరచబడిన క్రమమైన విధానంలో ప్రభువు పనిని చేయ వెదకుతున్న జనం క్రీస్తు సంఘమే.

## IV. **నాయకుల సంఖ్య**

1. స్థానిక సంఘంలో నాయకులుగా ఉండవలసినవారు పెద్దలు అని ఈ పాఠంలో ముందుగా నేర్చుకున్నాం. ప్రతి స్థానిక సంఘం ఒక్క పెద్ద (పాస్టర్, బిషప్)ను కలిగియుందా లేక ఎక్కువ మంది పెద్దలను కలిగియుందా? [అపొ. 14:23; తీతు 1:5లను చదువు.] ఒక స్థానిక సంఘానికి ఒక్క పెద్దనే ఏర్పరచుకొనడం జరిగిందా లేక ఒకనికంటె ఎక్కువ మందిని ఏర్పరచుకొనడం జరిగిందా? ["పెద్దలు" అని ఖాళీని పూరించు.] పెద్దలు నియమింపబడ్డారనే వాస్తవంలో స్థానిక సంఘం ఒకనికంటె ఎక్కువ మంది పెద్దలను కలిగియున్నది వాస్తవం.

2. అవి ఆర్గనైజ్ చేయబడిన తరువాత అపొస్తలుల కార్యగ్రంథం స్థానిక సంఘాలను గూర్చి ప్రస్తావించుతుంది. స్థానిక సంఘాలు ఒకే పెద్ద కలిగియున్నట్టు వర్ణించబడ్డాయా? [అపొ. 15:2; 20:17; ఫిలిప్పీ. 1:1లను చదువు.] స్థానిక సంఘంలో పెద్ద ఉన్నాడా

లేక పెద్దలున్నారా? ["పెద్దలు" అని ఖాళీని పూరించు.]

ఈ భాగంలో మనం ఏమి నేర్చుకున్నాం? ఒక మనిషి ఏలుబడిని ప్రభువుయొక్క స్థానిక సంఘాలు అనుచరించలేదు అని నేర్చుకున్నాం. ఒక మనిషి స్థానిక సంఘముల కార్యకలాపాలను పై విచారణ చేయలేదు. ప్రతి స్థానిక సంఘంలో యిద్దరు గాని లేక అంతకు మించిగాని పెద్దలు నియమింపబడ్డారు. స్థానిక సంఘం యొక్క (ఒక పెద్ద కాక) "పెద్దలు" అని ప్రస్తావించబడిన దానినుండి యిది విదితమౌతోంది. ప్రతిసారి కూడా సంఘపు పెద్దలు అనే సూచింపబడింది.

## V. **యోగ్యతలు**

సంఘము యొక్క పదవులలో ఎవరైనా పని చేయవచ్చా, లేక వాటికి యోగ్యతలు కావాలా? [1నుండి 5వరకుగల లేఖన భాగాలను చదువు: అపో. 1:21, 22; 1 తిమోతి 3:1–7; తీతు 1:5–9; 1 తిమోతి 3:8–13; 2 తిమోతి 2:24, 25; 1 పేతురు 4:11.] ప్రతిసారి లేఖనాన్ని పరీక్షించు. ఏ పదవిలో పని చేయడానికైనా ముందుగా కట్టుబాట్లను, యోగ్యతలును గౌరవింపబడాలా? ["అవును" అనే దానితో ఖాళీని పూరించు.] [ప్రతి పదవికి సంబంధించిన యోగ్యతలను సుదీర్ఘంగా చర్చించడం ఈ భాగము యొక్క ఉద్దేశం కాదు. దీన్ని మరోమారు చేయవచ్చు. అయితే క్రైస్తవులలో ఎవనికంటె వానికి ఈ పదవులను అప్పగింప తగదని నేర్చుకునేవానికి తెలపడమే దీని ఉద్దేశమైయుంది.]

ఈ భాగంలో మనం ఏమి నేర్చుకున్నాం? సంఘంలో ఆయా బాధ్యతలు (సహోదరులకు) అప్పగించకముందు, అలా అప్పగింపబడేవారు యోగ్యతలు కలవారై యుండాలి. యోగ్యతలు కలవారికి మాత్రమే బాధ్యతలను అప్పగించాలని నేర్చుకున్నాం.

## **సంగ్రహము**

ఈ పాఠంలో స్పష్టత కలిగిన ఒక వాస్తవమేమంటే – సంఘం యొక్క ఏకాధిపత్యం క్రీస్తు ప్రభువులోనే ఉంది. ఆయన సంఘమునకు శిరస్సు. సంఘము ఎలా నడిపించబడాలి అనే విషయాన్ని గూర్చి ఆర్గనైజ్ చేసినవాడు ఆదేశించినవాడు ఆయనే.

I. క్రీస్తు సంఘములో ఉన్న పదవులేవి లేక పనులేవి? క్రీస్తు శిరస్సుగా ఉన్నాడు. ఆయన క్రింద పనిచేసేవారు అపొస్తలులు, ప్రవక్తలు, సువార్తికులు, కాపరులు, ఉపదేశకులు.

II. ఈ పదవుల ఉద్దేశమేమైయుంది? క్రీస్తు ప్రభువు వారికి సంఘము అత్యధికమైన సేవ చేయగలుగునట్లు దానిని వృద్ధిపరచి పరిపక్వానికి తెచ్చుటయే ఈ పనులు లేక పదవుల యొక్క ఉద్దేశం.

III. ఈ పదవుల యొక్క బాధ్యతలేవి? ప్రభువైన యేసు మాత్రమే చట్టాన్ని జారీ చేసే ప్రధాతయై ఉన్నాడు. అపొస్తలులు ప్రవక్తల ద్వారా సంఘం అనుసరించవలసిన ఆజ్ఞలను ఆయన జారీచేశాడు. ప్రతి స్థానిక సంఘము వారివైపు ఈ దృష్టితోనే చూడవలసిన

అవసరముంది.

సువార్తికులు, ఉపదేశకులు, పరిచారకులు, స్త్రీలు, సభ్యులుగల స్థానిక సంఘ పెద్దలచేత నడిపింపబడాలి. ప్రభువునకు వారందరు సేవ చేసేలా పెద్దలు దారి చూపాలి. సంఘంయొక్క కార్యక్రమాలను క్రమబద్ధంగా జరిగించేలా సహాయపడుతూ, సభ్యులయొక్క ఆత్మసంబంధమైన క్షేమాభివృద్ధి కొరకు పని చేస్తూ ఉండాలి (హెబ్రీ. 13:17).

ఏ స్థానిక సంఘంలో తాను సభ్యుడో దానిలో ప్రతి సభ్యునికి వాని వాని పాత్ర ఉంటుంది. అందరు ఒకే రకమైన సామర్థ్యంలో పని కలిగియుండరు.

IV. ప్రతి స్థానిక సంఘంలో ఎందరు (పెద్దలు, బిషప్పులు, పాష్టర్లు) పై విచారణ చేయువారు ఉన్నారు? ప్రతి స్థానిక సంఘం ఒకరికంటె ఎక్కువమంది పెద్దలచేత నడిపింపబడింది. ప్రతి స్థానిక సంఘానికి దాని సొంత పెద్దలు, అంటే దాని సొంత పై విచారణ కర్తలు లేక బిషప్పులు లేక పాష్టర్లు ఉండాలి. వారు మానవ కేంద్రాలనుండి నియమితం చేయబడరు (మానవ కేంద్రం అసలు లేదు గదా).

V. ఈ పదవులలో పని చేయడానికి ముందుగా ఒకడు దానికి సంబంధించిన యోగ్యతలను కలిగియుండవలసిందేనా? ఈ బాధ్యతలు అప్పగింపబడినవారు స్థానిక సంఘములో సేవ చేయకముందు తగిన యోగ్యత కలవారైయుండాలి.

సంఘంపై సంపూర్ణమైన అధికారము క్రీస్తు ప్రభువునకే చెందుతున్నట్టు లేఖనాలు తేటగా బోధిస్తున్నాయి. ఇంకెవనికీ ఆ హక్కులేదు. క్రీస్తును అనుసరించేవారు, ఆయన ఏయే సంగతులను ఆజ్ఞాపించాడో వాటన్నిటిని వారు గైకొనవలసినవారై ఉన్నారు (మత్తయి 28:20). మనుష్యుల యొక్క బోధలో ఆజ్ఞలో కాదు.

ఆరాధనలో ఏమి ఉపయోగించాలని ప్రభువు కోరుతున్నాడో దానిని తరువాత పాఠంలో మనం చదువుదాం.

[నేర్చుకొనేవానితో మరో స్టడీకి సమయాన్ని ఏర్పాటు చేసికో.]